అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించాలి

● ఎమ్మెల్యే నలమాద పద్మావతీరెడ్డి

అనంతగిరి, జనవరి 8 : పార్టీలకు అతీతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందేలా చూడాల్సిన బాధ్యత ప్రజాప్రతినిధులు, అధికారులపై ఉందని ఎమ్మెల్యే నలమాద పద్మావతీరెడ్డి అన్నారు. సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన సర్వసభ్య సమావేశంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. మండలంలో అధికారిక సమావేశాల నిర్వహణకు అవసరమైతే క్యాంపు కార్యాలయాన్ని వినియోగించుకోవచ్చన్నారు. మండలంలో ఎక్కడైనా ఇబ్బందులు ఉంటే తన దృష్టికి తీసుకు రావాలని సూచించారు. అంతకు ముందు తమ గ్రామాల్లోని సమస్యలను సర్పంచులు, ఎంపీటీసీలు సభ దృష్టికి తీసుకు వచ్చారు. అంతకు ముందు మండలంలో పలువురు లబ్ధిదారులకు మంజూరైన కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేసారు. అనంతరం ఎమ్మెల్యేను అధికారులు, ప్రజా ప్రతినిధులు సన్మానించారు. ఎంపీపీ చుండూరు వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆర్డీఓ సూర్యనారాయణ, జడ్పీటీసీ కొణతం ఉమాశ్రీనివాస్‌రెడ్డి, వైస్ ఎంపీపీ రామానాయక్, తాసీల్దార్ రవి, ఎంపీడీఓ విజయ, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

అనంతగిరి : మండల సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పద్మావతీరెడ్డి

అన్ని వర్గాల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

కోదాడ : అన్ని వర్గాల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని కోదాడ ఎమ్మెల్యే నలమాద పద్మావతీరెడ్డి అన్నారు. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 135 మంది లబ్ధిదారులకు మంజూరైన కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను సోమవారం పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో పంపిణీ చేశారు. అనంతరం పట్టణంలోని రాజీవ్ స్టేడియంలో క్రత్రం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన నియోజకవర్గస్థాయి క్రికెట్ పోటీలను ఆమె ప్రారంభించారు. కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు. రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

కోర్టు భవన నిర్మాణానికి కృషి

కోదాడటౌన్ : కోదాడ కోర్టు కొత్త భవన నిర్మాణానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతీరెడ్డి అన్నారు. సోమవారం కోదాడ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సన్మాన సభలో ఆమె మాట్లాడారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు దేవబత్తిని నాగార్జున కోదాడ కోర్టులోని సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు గాలి శ్రీనివాస్‌నాయుడు, సభ్యులు శరత్‌బాబు, సీతారామరాజు, పాషా, పవన్‌కుమార్, కరీం, ఎస్ ఆర్‌కే. మూర్తి, చింతకుంట్ల లక్ష్మీనారాయణ, వెంకట్రావు, వెంకటేశ్వర్లు, రామచంద్రారెడ్డి పాల్గొన్నారు.

ప్రజావాణి దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

లూయిస్ బ్రెయిలీ జయంతి సందర్భంగా కేక్ కట్ చేస్తున్న కలెక్టర్ వెంకట్రావ్

● కలెక్టర్ ఎస్. వెంకట్రావ్

సూర్యాపేట, జనవరి 8 : ప్రజావాణిలో ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి పెట్టి వాటిని వేగంగా పరిష్కరించాలని కలెక్టర్ ఎస్. వెంకట్రావ్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ ప్రియాంకతో కలిసి ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఎన్నికల కోడ్ సందర్భంగా బతుకమ్మ చీరెల పంపిణీ పూర్తి చేయలేదని, తాసీల్దార్లు, ఎంపీడీఓల సమక్షంలో మండలాల వారీగా చీరెలను పంపిణీ చేయాలని సూచించారు. కలెక్టరేట్‌లో పనిచేస్తున్న సిబ్బంది అటెండెన్స్ యాప్‌ను వినియోగించుకోవాలన్నారు. ప్రజావాణిలో 41 దరఖాస్తులు రాగా వాటిలో 27 రెవెన్యూ శాఖకు, 14 ఇతర శాఖలకు సంబంధించినవి ఉన్నట్లు చెప్పారు. జడ్పీ సీఈఓ సురేశ్, డీఎఫ్‌ఓ సతీష్, సీపీఓ వెంకటేశ్వర్లు, మాధవరెడ్డి, యాదయ్య పాల్గొన్నారు.

అంధుల జీవితాల్లో వెలుగులు నింపిన లూయిస్ బ్రెయిలీ

సూర్యాపేట : అంధుల కోసం ప్రత్యేకంగా లిపిని కనిపెట్టి వారి జీవితాల్లో వెలుగులు నింపిన గొప్ప వ్యక్తి లూయిస్ బ్రెయిలీ అని కలెక్టర్ ఎస్. వెంకట్రావ్ అన్నారు. మహిళా శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన లూయిస్ బ్రెయిలీ జయంతి కార్యక్రమంలో ఆయన పాల్గొని కేక్ కట్ చేశారు. అంధులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో డీడబ్ల్యూఓ జ్యోతీపద్మ, దయానందరాణి, డాక్టర్ కోటాచలం, వెంకటరమణ పాల్గొన్నారు. అనంతరం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఈ శ్రమ్‌కార్డు క్లైయిమ్స్‌పై లేబర్ ఆఫీసర్ మంజుల, సిబ్బందితో సమీక్షించారు. సివిల్ సప్లయ్ అధికారులు, గ్యాస్ ఏజెన్సీలతో సమావేశం నిర్వహించి అర్హులైన వారికి ఉజ్వల గ్యాస్ కనెక్షన్ అందించాలని ఆదేశించారు.

సింహాసనం అధిష్టించిన శ్రీనివాసుడు



వేంకటేశ్వరాలయంలో పూజల్లో పాల్గొన్న భక్తులు

బొడ్రాయిబజార్, జనవరి 8 : జిల్లా కేంద్రంలోని వేంకటేశ్వరస్వామి ఆలయంలో జరుగుతున్న ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా సోమవారం శ్రీనివాసుడు ప్రత్యేక సింహాసనాన్ని అధిరోహించి భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ ప్రధానార్చకుడు నల్లాన్ చక్రవర్తుల వేణుగోపాలాచార్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గోదాదేవి కోరిక మేరకు శ్రీనివాసుడు తన సింహాసనాన్ని అధిరోహించి భక్తుల కోరికలు నెరవేర్చినట్లు వివరించారు. వికాస తరంగిణి, ఆండాళ్ గోష్టి సభ్యులు పాల్గొన్నారు.

ధనుర్మాస పూజలు

మేళ్లచెర్వు : మండలంలోని పలు ఆలయంల్లో సోమవారం ధనుర్మాస పూజలు వైభవంగా జరిగాయి. మేళ్లచెర్వు వెంకటేశ్వరాలయంలో స్వామివారికి విశేష హారతి ఇచ్చారు. కార్యక్రమంలో అర్చకులు సుదర్శనం ప్రసాదాచార్యులు, మోహనకృష్ణ, వరప్రసాదాచార్యులు, శ్రీనివాసాచార్యులు, భక్తులు పాల్గొన్నారు.

యాదవ ఉద్యోగుల సంఘం జిల్లా కార్యవర్గం



జిల్లా యాదవ ఉద్యోగుల సంఘం కొత్త కమిటీ

బొడ్రాయిబజార్, జనవరి 8 : సూర్యాపేట జిల్లా యాదవ ఉద్యోగుల సంఘం కొత్త కమిటీని సోమవారం ఎన్నుకున్నారు. జిల్లా కేంద్రంలో జరిగిన సంఘం సమావేశంలో ఈ మేరకు ఎన్నిక నిర్వహించారు. సంఘం అధ్యక్షుడిగా మట్టపల్లి రాముయాదవ్, ప్రధాన కార్యదర్శిగా చల్ల వెంకటేశ్వర్లు, కోశాధికారిగా వీరబోయిన వెంకటేశ్వర్లు, గౌరవాధ్యక్షుడిగా మర్యాద సైదులుతో పాటు కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా రాముయాదవ్ మాట్లాడుతూ యాదవ ఉద్యోగుల సంక్షేమానికి, విద్యార్థులు ఉన్నత చదులకోసం సంఘం కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు దొంగరి మహేశ్, అల్లి నాగయ్య, గౌరవ సలహాదారులు బయ్యా మల్లికార్జున్ రావు, మన్నె యాదగిరి, వెంకట్, జటంగి వీరస్వామి, కొమ్ము శ్రీశైలం, ముద్దా భిక్షపతి పాల్గొన్నారు.

పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలి

● రిటైర్డ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు

తిరుమలగిరి, జనవరి 8 : ప్రభుత్వం పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలని రిటైర్డ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు రవిళ్ల సీతారామయ్య డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక సంఘం కార్యాలయంలో నిర్వహించిన జాతీయ పెన్షనర్ల దినోత్సవంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పెండింగ్‌లో ఉన్న మూడు డీఏలను వెంటనే విడుదల చేయాలని, ఎంప్లాయీస్ హెల్త్ స్కీమ్ పరిమితి రూ.10 లక్షలకు పెంచి అన్ని కార్పొరేట్ దవాఖానల్లో అమలయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం సంఘం భవన నిర్మాణానికి విరాళాలు అందించిన దాతలను సన్మానించారు. కార్యక్రమంలో కృష్ణమాచారి, పద్మమ్మ, నాగమణి, సుదర్శన్‌రెడ్డి, రాంబాబు, హమీద్‌ఖాన్, లక్ష్మీకాంత్‌రెడ్డి, కృపాకర్‌రెడ్డి, సారంగుల నర్సయ్య, మందడి పద్మారెడ్డి, సంకెపల్లి విఠల్‌రెడ్డి, బన్వారి నర్సయ్య, సత్యనారాయణ రాములు, వెంకటేశ్వర్‌రావు, మల్లయ్య పాల్గొన్నారు.

'కేంద్రప్రభుత్వం కులగణన చేపట్టాలి'

నూతనకల్, జనవరి 8 : వచ్చే పార్లమెంట్ ఎన్నికల లోగా కుల గణన చేపట్టాలని బీసీ సంక్షేమ సంఘం జిల్లా నాయకుడు బ్రాహ్మండ్లపల్లి భవానీశంకర్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మండలకేంద్రంలో నిర్వహించిన సంఘం సమావేశంలో మాట్లాడారు. ఈ నెల 29, 30తేదీల్లో నిర్వహిస్తున్న చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. నాయకులు నరేశ్, కొమరయ్య, మధు, శంకరయ్య, ఈశ్వర్, వేణు, రాజు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

FLAT FOR SALE
★HAYATHNAGAR: Walkable Distance, Vijayawada Highway, Beside Bus Stop, Sup. Luxurious 3 BHK Flats, Ready to move, 2 side 30' Rd. Ph: 9247326642 / 9849801477.
NT-314488

వధువు కావలెను
అమ్మాయి కావలెను. 1వ కోమట్ల అబ్బాయి 35Y. M.Sc., M.Ed. జూ॥, డిగ్రి కాలేజీ ప్రైవేట్ లెక్చరర్, 20 వేలు, ఆస్థి 30 లక్షలు, నల్లగొండ. 9121325068.
NLG-

WANTED
★ప్రముఖ సంస్థ హాలియా నందు పని చేయుటకు పారిశుద్ధ్య కార్మికులు మరియు హెల్పర్స్ వెంటనే కావలెను. హాలియా ప్రాంతం వారికి అధిక ప్రాధాన్యత ఇవ్వబడును. Ph: 7675910480.
NT-319652

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం...
మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
5% GST అదనం
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం,
గ్రా: చర్లపల్లి, మం: నల్లగొండ.
నల్లగొండ : 9182777626 | నల్లగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635
హాలియా : 9182777059 | సూర్యాపేట : 9182777630 | భువనగిరి : 9182777638
మిర్యాలగూడ : 9182777059 | కోదాడ : 9182777196 | చౌటుప్పల్ : 9182777638

దివ్యాంగులకు బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించాలి

● దివ్యాంగుల సమితి రాష్ట్ర అధ్యక్షుడు నయీమ్

బొడ్రాయిబజార్, జనవరి 8 : ఆర్టీసీ బస్సుల్లో దివ్యాంగులకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలని దివ్యాంగుల సమితి రాష్ట్ర అధ్యక్షుడు షేక్ నయీమ్ సోమవారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ నెల 30లోగా దివ్యాంగుల ఉచిత ప్రయాణంపై సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టమైన ప్రకటన చేయకుంటే 33 జిల్లాల్లో కలెక్టరేట్లను ముట్టడిస్తామని హెచ్చరించారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ దివ్యాంగులకు ఇచ్చిన హామీని అమలు చేసేందుకు ముందుకు రాకపోవడం దురదృష్టకరమని పేర్కొన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి బాధ్యతలు స్వీకరించి నెల రోజులు గడుస్తున్నా దివ్యాంగుల సంక్షేమం గురించి ఆలోచించడం లేదన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు వారి పింఛన్‌ను రూ. 6వేలకు పెంచాలని, దివ్యాంగుల బ్యాక్‌లాగ్ పోస్టులను భర్తీ చేయాలని, స్వయం ఉపాధి కోసం రుణాలు అందించాలని, ఇల్లు లేని నిరుపేద వికలాంగులకు 10 లక్షలతో ఇల్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు.

12 నుంచి ఉమ్మడి జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు

నేరేడుచర్ల, జనవరి 8 : సంక్రాంతి పండుగను పురస్కరించుకొని నేరేడుచర్ల మండలం దిర్శించర్ల గ్రామంలో ఈ నెల 12 నుంచి 14 వరకు ఉమ్మడి జిల్లాస్థాయి ఓపెన్ టు ఆల్ ప్రో కబడ్డీ పోటీలు నిర్వహిస్తున్నట్లు అంబేద్కర్ యూత్ సభ్యులు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పోటీలను రాష్ట్ర భారీ నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే నలమాద పద్మావతి ప్రారంభించనున్నట్లు పేర్కొన్నారు. పోటీల్లో గెలుపొందిన క్రీడాకారులకు ప్రథమ బహుమతిగా రూ.15,016, ద్వితీయ రూ.12,016, తృతీయ రూ.10,016, నాలుగో బహుమతిగా రూ.8,016 అందించనున్నట్లు తెలిపారు. పాల్గొనదలచుకున్న క్రీడా కారులు తమ టీం పేర్లను ఈ నెల 11వ తేదీ వరకు నమోదు చేసుకోవాలని, వివరాలకు 9966110125, 7799857891, 7799094394 నంబర్లను సంప్రదించాలని కోరారు.

అభయహస్తం దరఖాస్తుల ఆన్‌లైన్ వేగవంతం చేయాలి

● ఎంపీడీఓ మల్సూర్‌నాయక్

ఆత్మకూర్.ఎస్ : దరఖాస్తుల ఆన్‌లైన్ కార్యక్రమాన్ని పరిశీలిస్తున్న ఎంపీడీఓ మల్సూర్‌నాయక్

ఆత్మకూర్.ఎస్, జనవరి 8 : అభయ హస్తం కింద ప్రభుత్వం అమలు చేయనున్న పథకాల కోసం వచ్చిన దరఖాస్తులను ఆన్‌లైన్‌లో పొందుపర్చే ప్రక్రియను వేగవంతం చేయాలని ఎంపీడీఓ మల్సూర్‌నాయక్ సూచించారు. సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో జరుగుతున్న దరఖాస్తుల ఆన్‌లైన్ ప్రక్రియను ఆయన పరిశీలించారు. ఆన్‌లైన్ ప్రక్రియ ఈ నెల 17లోగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఆయన వెంట ఎంపీఓ సంజీవ, ఎంఈఓ ధారాసింగ్, ఏఈ బాబూరావు, ఆర్ఐ అంజయ్య, సీనియర్ అసిస్టెంట్ గుయ్యని ప్రసాద్ ఉన్నారు.

ప్రజాపాలన దరకాస్తులను త్వరితగతిన ఆన్‌లైన్ చేయాలి

మఠంపల్లి : ప్రజాపాలన దరఖాస్తులను త్వరితగతిన ఆన్‌లైన్ చేయాలని తాసీల్దార్ మంగా రాథోడ్ సూచించారు. సోమవారం దరఖాస్తుల ఆన్‌లైన్ ప్రక్రియను ఎంపీడీఓ జానకిరాములుతో కలిసి పర్యవేక్షించారు. మండలంలో మొత్తం 15,143 దరఖాస్తులు రాగా మొత్తం 16 కంప్యూటర్ల ద్వారా డేటా ఎంట్రీ చేస్తున్నట్లు చెప్పారు. ఆయన వెంట ఎంపీఓ ఆంజనేయులు, సిబ్బంది ఉన్నారు.

కస్తూరి ఫౌండేషన్ సేవలు అభినందనీయం

● ఎంఈఓ చత్రూనాయక్



నేరేడుచర్ల జడ్పీహెచ్‌ఎస్‌లో 10వ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్‌ను పంపిణీ చేస్తున్న ఎంఈఓ చత్రూనాయక్

నేరేడుచర్ల, జనవరి 8 : ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పదో తరగతి విద్యార్థులకు కస్తూరి ఫౌండేషన్ వారు స్టడీ మెటీరియల్ అందించడం అభినందనీయమని ఎంఈఓ చత్రూనాయక్ అన్నారు. సోమవారం మండలంలోని దిర్శించర్ల, పెంచికల్‌దిన్న, మేడారం, నేరేడుచర్ల, దాసారం, సోమారం, చింతకుంట్ల జడ్పీహెచ్‌ఎస్‌లో చదువుతున్న 200 మంది పదో తరగతి విద్యార్థులకు కస్తూరి ఫౌండేషన్ అధినేత శ్రీ చరణ్ అందించిన స్టడీ మెటీరియల్‌ను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బట్టు మధు, శ్రీనివాస్, సత్యనారాయణరెడ్డి, కొండయ్య, ఉమాపతిరెడ్డి, గోపయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గరిడేపల్లి మండలంలోని పలు పాఠశాలల్లో పంపిణీ

గరిడేపల్లి : మండలంలోని గరిడేపల్లి, కల్మల్‌చెర్వు, రాయినిగూడెం, పొనుగోడు గ్రామాల్లోని కస్తూర్బాగాంధీ పాఠశాలలు, కీతవారిగూడెం, వెలిదండ ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో చదువుతున్న 300 మంది పదో తరగతి విద్యార్థులకు కస్తూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంఈఓ చత్రూనాయక్, ఫౌండేషన్ సభ్యులు గుడిపాటి కోటయ్య, పిడమర్తి వీరబాబు, ఎల్లపల్లి మహేశ్. నవీన్‌రెడ్డి, హెచ్‌ఎంలు నట్టె శ్రీనివాసరావు, ఎం.సువర్ణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మోతెలో ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఏర్పాటు చేయాలి

● సీపీఎం జిల్లా నాయకుడు మట్టిపెల్లి సైదులు

మోతె, జనవరి 8 : మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఏర్పాటు చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు మట్టిపెల్లి సైదులు డిమాండ్ చేశారు. మండలంలోని సిరికొండ గ్రామంలో సోమవారం జరిగిన పార్టీ నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వ్యవసాయ కార్మికులు, దళిత, గిరిజన, బడుగు, బలహీన వర్గాల ప్రజలు మండలంలో అత్యధికంగా ఉన్నారని, వారి పిల్లల చదువు కోసం జూనియర్ కళాశాలను ఏర్పాటు చేయాలని కోరారు. సమావేశంలో పార్టీ మండల కార్యదర్శి మలుకూరి గోపాల్‌రెడ్డి, నాయకులు గుంటగాని ఏసు, సత్యనారాయణ, పోతయ్య, మల్లయ్య, లింగయ్య, కృష్ణ, శ్రీను పాల్గొన్నారు.

లిఫ్టు సిబ్బందిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

నడిగూడెం : 1996 నుంచి లిఫ్టుల్లో పని చేస్తున్న సిబ్బందిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని రైతు సంఘం జిల్లా సహాయకార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలోని సీపీఎం కార్యాలయంలో జరిగిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. లిఫ్టులలో పని చేస్తున్న వారిని గుర్తించి జీతభత్యాలను చెల్లించాలని కోరారు. సమావేశంలో నాగార్జున సాగర్ ఎడమ కాల్వ ఎత్తిపోతల యూనియన్ గౌరవ అధ్యక్షుడు పందిరి శ్రీనివాస్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి కొరట్ల ప్రసాద్ పాల్గొన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం : డీఎస్పీ ప్రకాశ్

క్రీడలను ప్రారంభిస్తున్న కోదాడ డీఎస్పీ ప్రకాశ్‌యాదవ్

చింతలపాలెం, జనవరి 8 : క్రీడలతో యువతలో మానసికోల్లాసంతో పాటు స్నేహ భావం పెంపొందుతుందని కోదాడ డీఎస్పీ ప్రకాశ్‌యాదవ్ అన్నారు. మండల కేంద్రంలో ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న తెలుగు రాష్ట్రాల స్థాయి క్రికెట్ టోర్నమెంట్‌ను సోమవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెరుగుతున్న టెక్నాలజీతో నేటి యువత క్రీడలపై ఆసక్తి కనబర్చడం లేదని, ఇలాంటి పోటీలు వారిలో క్రీడాసక్తిని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎస్ఐ సైదిరెడ్డి, నాయకులు మోర్తాల వెంకటరెడ్డి, ఇంద్రారెడ్డి, ఫ్రెండ్స్ యూత్ సభ్యులు రాజశేఖర్ రెడ్డి, బడే, సంజీవరెడ్డి, కోటిరెడ్డి, జానిమియా, ఉదయ్, నరేందర్‌రెడ్డి, వెంకటరెడ్డి, సీతారెడ్డి, వెంకటేశ్వర్లు, గులాం హుస్సేన్, మహేశ్ పాల్గొన్నారు.

కారు ఢీకొని యువకుడి మృతి

అర్వపల్లి, జనవరి 8 : కారు ఢీకొని యువకుడు మృతి చెందిన ఘటన మండలంలోని మండలంలోని బొల్లంపల్లి గ్రామ శివారులో చోటు చేసుకుంది. ఎస్ఐ అంజిరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. బొల్లంపల్లి గ్రామానికి చెందిన పాల్వాయి శివకుమార్(26) ఆదివారం రాత్రి అర్వపల్లి నుంచి బైక్‌పై గ్రామానికి బయల్దేరాడు. బొల్లంపల్లి స్టేజీ వద్ద 365 జాతీయ రహదారిపై తుంగతుర్తి నుంచి అర్వపల్లి వైపునకు వెళ్తున్న కారు ఢీకొట్టింది. దాంతో తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి : ఎస్ఐ

అనంతగిరి, జనవరి 8: విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని అనంతగిరి ఎస్ఐ అనిల్‌రెడ్డి సూచించారు. సోమవారం స్థానిక సన ఇంజినీరింగ్ కళాశాలలో విద్యార్థులకు నిర్వహించిన అవగాహన సదస్సులో పాల్గొని మాట్లాడారు, సైబర్ నేరాలు, మత్తు పదార్థాల వినియోగం, వాటి వల్ల కలిగే నష్టంపై వివరించారు. సైబర్ నేరాలు, షీ టీంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ నాగప్రసాద్, హెడ్ కానిస్టేబుల్ అజయ్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

చిల్లేపల్లి పీఏసీఎస్ చైర్మన్‌పై అవిశ్వాసం కోరుతూ కలెక్టర్‌కు వినతి

నేరేడుచర్ల, జనవరి 8 : మండలంలోని చిల్లేపల్లి ప్రాథమిక సహకార సంఘం చైర్మన్‌పై అవిశ్వాసం ప్రకటిస్తూ సంఘం డైరక్టర్లు సోమవారం జిల్లా కలెక్టర్ వెంకట్రావ్, డీసీఓకు లేఖ అందించారు. చిల్లేపల్లి పీఏసీఎస్‌లో మొత్తం 13 మంది డైరెక్టర్లు ఉండగా ఒకటో డైరెక్టర్ కొండ పిచ్చయ్య ఇటీవల మృతి చెందాడు. దాంతో 12 మంది ఉన్నారు. వీరిలో 10 మంది డైరక్టర్లు సోమవారం పీఏసీఎస్‌లో సమావేశమై చైర్మన్‌పై అవిశ్వాసం పెట్టాలని తీర్మానించారు. అనంతరం తీర్మానం ప్రతిని అధికారులకు అందించారు.

కోదాడ ఎంపీపీ కవితారెడ్డి రాజీనామా

కోదాడ రూరల్, జనవరి 8 : కోదాడ ఎంపీపీ చింతా కవితారెడ్డి తన పదవికి సోమవారం రాజీనామా చేశారు. రాజీనామా ప్రతిని జడ్పీ సీఈఓ సురేశ్‌కుమార్‌కు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఎంపీపీగా అవకాశం కల్పించిన బీఆర్ఎస్ పార్టీకి, మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్‌కు, మండల ప్రజలు, ప్రజాప్రతినిధులకు ధన్యవాదాలు తెలిపారు. ఏకగ్రీవంగా గెలిపించిన ఎంపీటీసీలు తన పట్ల విముఖతతో అవిశ్వాసం ఏర్పాటుతో వారి అభిప్రాయాన్ని గౌరవిస్తూ తప్పుకుంటున్నట్లు తెలిపారు. ఆమె వెంట బీఆర్ఎస్ మోతె మండలాధ్యక్షుడు శీలం సైదులు, సర్పంచ్‌లు శెట్టి సురేశ్, పాముల మస్తాన్, మండల కోఆప్షన్ సభ్యులు ఎస్‌కే ఉద్దండు, దాసరి వీరబాబు, అంబడిపూడి రవికుమార్ ఉన్నారు.



జడ్పీ సీఈఓ సురేశ్‌కుమార్‌కు రాజీనామా పత్రం అందిస్తున్న కోదాడ ఎంపీపీ చింతా కవితారెడ్డి

నూతన ఎంపీపీగా మల్లెల రాణి బాధ్యతల స్వీకారం

చింతా కవితారెడ్డి ఎంపీపీ పదవికి రాజీనామా చేయడంతో వైస్ ఎంపీపీ మల్లెల రాణి ఎంపీపీగా బాధ్యతలు స్వీకరించారు. ఆమెకు పలువురు ఎంపీటీసీలు, సర్పంచ్‌లు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీఓ విజయశ్రీ, జడ్పీటీసీ మందలపు క్రిష్ణకుమారి, సాధినేని లీలా అప్పారావు, ఎంపీటీసీ సౌజన్య, క్రాంతికుమార్, వరప్రసాద్‌రెడ్డి, బ్రహ్మయ్య, కాటంరెడ్డి ప్రసాద్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

కోదాడ ఎంపీపీగా బాధ్యతలు స్వీకరించిన మల్లెల రాణి

భార్యపై భర్త కత్తితో దాడి.. తానూ ఆత్మహత్యాయత్నం

చివ్వెంల, జనవరి 8 : కుటుంబ కలహాలతో వ్యక్తి భార్యపై కత్తితో దాడి చేసి.. తానూ ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఘటన మున్సిపాలిటీ పరిధిలోని కుడకుడలో సోమవారం చోటు చేసుకుంది. ఎస్ఐ విష్ణుమూర్తి తెలిపిన వివరాల ప్రకారం.. కుడకుడకు చెందిన కప్పల శ్రీను భార్య స్వప్న మధ్య కొంత కాలంగా కుటుంబ కలహాలు కొనసాగుతున్నాయి. ఆదివారం అర్ధరాత్రి భార్యాభర్తలు గొడవ పడ్డారు. ఆవేశానికి లోనైన శ్రీను భార్య స్వప్నపై కర్ర, కత్తితో దాడి చేశాడు. దాంతో ఆమెకు తీవ్ర గాయాలు కావడంతో తాను కూడా కత్తితో పొడుచుకొన్నాడు. స్వప్న కేకలు వేయడంతో స్థానికులు వచ్చి ఇద్దరిని సూర్యాపేట ప్రభుత్వ దవాఖానకు తరలించారు. స్వప్న తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

వెలుగుపల్లిలో వైద్య శిబిరం

తుంగతుర్తి, జనవరి 8 : రాష్ట్ర ఫుడ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ మేడె రాజీవ్‌సాగర్ జన్మదినం సందర్భంగా సోమవారం మండలంలోని వెలుగుపల్లిలో హ్యాండ్ ఆఫ్ హోప్ ఆధ్వర్యంలో క్రాంతి, నేతాజీ, యువసారధి, అంబేద్కర్ యువ సైన్యం, యువజన సంఘాల వలంటీర్ల సహకారంతో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ మామిడి వెంకన్న, ఎంపీటీసీ మట్టపల్లి కవిత, ఉప సర్పంచ్ పరమేశ్, గఫార్‌ఖాన్, తెలంగాణ ఉద్యమకారుడు శ్రీనివాస్ పాల్గొన్నారు.

'రామారావు ఆశయ సాధనకు కృషి చేయాలి'

మునగాల, జనవరి 8 : తెలంగాణ సాయుధ పోరాట యోధుడు బహుదొడ్డి రామారావు ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కొక్కిరేణి సహకార సంఘం మాజీ చైర్మన్ వెంకటేశ్వరరావు కోరారు. సోమవారం కొక్కిరేణి గ్రామంలో నిర్వహించిన రామారావు వర్ధంతి సభలో ఆయన మాట్లాడారు. రామారావు సర్పంచ్‌గా, సంస్థ చైర్మన్‌గా పని చేసి గ్రామాభివృద్ధికి కృషి చేశారన్నారు. కార్యక్రమంలో సహకార సంఘం చైర్మన్ చందా చంద్రయ్య, వెంకన్న, శ్రీనివాస్, సుధాకర్ పాల్గొన్నారు.

నేటి నుంచి ఉపాధిహామీ సామాజిక తనిఖీ గ్రామసభలు

నేరేడుచర్ల, జనవరి 8 : మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కింద 2022-23 సంవత్సరానికి మండలంలో చేపట్టిన పనులకు సంబంధించిన సామాజిక గ్రామ సభలను ఈ నెల 9 నుంచి 12 వరకు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ బి.శంకరయ్య ఒక ప్రకటనలో తెలిపారు. 9న రోళ్లవారిగూడెం, బోడల్‌దిన్నె, మేడారం, పూలగంబండతండా, 10న బూర్గులతండా, కందులవారిగూడెం, పెంచికల్‌దిన్నె, చిల్లేపల్లి, దాచారం, దిర్శించర్ల, 11న కల్లూరు, 12న సోమారం, వైకుంఠాపురం, ముకుందాపురం, ఫత్తేపురం, ఎల్లారం, బక్కయ్యగూడెం గ్రామాల్లో సభలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

పరెడ్డిగూడెంలో విగ్రహ ప్రతిష్ఠ పూజలు

గరిడేపల్లి, జనవరి 8 : మండలంలోని పరెడ్డిగూడెంలో గల వీరగంగాదేవీ ఆలయ ఆవరణలో సర్పంచ్ వీరంరెడ్డి లక్ష్మీశంభిరెడ్డి ఆర్థిక సాయంతో నిర్మించిన గణపతి, సుబ్రహ్మణ్యస్వామి, నాగేశ్వరి ఆలయాల్లో విగ్రహ ప్రతిష్ఠ పూజలను సోమవారం శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం విగ్రహాలను ప్రతిష్ఠించారు. కార్యక్రమంలో అర్చకులు ఇరువంటి వెంకటరమణశాస్త్రి, కృష్ణశాస్త్రి, ఆలయ కమిటీ సభ్యులు వీరంరెడ్డి శంభిరెడ్డి, రామకృష్ణారెడ్డి, అంజిరెడ్డి, భోగాల నిరంజన్‌రెడ్డి, శ్రావణిరెడ్డి, వెంకటరెడ్డి, జ్యోతి పాల్గొన్నారు.

నేటి నుంచి క్రీడా పోటీలు

నాగారం, జనవరి 8 : సంక్రాంతి పండుగ సందర్భంగా మండలంలోని ఈటూరు గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 9 నుంచి 14 వరకు తుంగతుర్తి నియోజకవర్గస్థాయి క్రీడా పోటీలు నిర్వహించనున్నట్లు సంఘం అధ్యక్షుడు యలబాబు తెలిపారు. సోమవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ క్రికెట్, వాలీబాల్, కబడ్డీ విభాగాల్లో నిర్వహించే పోటీల్లో పాల్గొనేందుకు ఆసక్తిగల వారు సెల్ నంబర్ : 9676266828, 9704004300ను సంప్రదించాలని కోరారు.

కేంద్రప్రభుత్వ విధానాలతో పేదల బతుకులు ఆగమం

–సీపీఐ రాష్ట్ర నాయకుడు చంద్రశేఖర్

హుజూర్‌నగర్, జనవరి 8: కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలతో పేదల బతుకులు దుర్భరంగా మారాయని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గన్నా చంద్రశేఖర్ అన్నారు. సోమవారం హుజూర్‌నగర్‌లో పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నిర్వహించిన పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. దేశంలో మత సామరస్యాన్ని కాపాడే వారిని దేశద్రోహులుగా పేర్కొంటున్నారన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు బీజేపీకి తగిన బుద్ధి చెప్పాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు ఎల్లావుల రాములు, కంబాల శ్రీనివాస్, దేవరం మల్లీశ్వరి, జడ శ్రీను, గుండా రమేశ్, సత్యనారాయణ, జక్కుల రమేశ్, ఇందిరాల వెంకటేశ్వర్లు, స్టాలిన్ పాల్గొన్నారు.

మహిళ హత్యకు సుపారీ.. నిందితుల అరెస్ట్

కోదాడ రూరల్, జనవరి 8: భూ వివాదాలతో మహిళను హత్య చేసేందుకు సుపారీ ఇచ్చిన వారితో పాటు తీసుకున్న వారిని సైతం సోమవారం కోదాడ పోలీసులు అరెస్ట్ చేశారు. పట్టణ సీఐ పి. రాము తెలిపిన వివరాల ప్రకారం.. చిలుకూరు మండలం కట్టకొమ్ముగూడెం గ్రామానికి చెందిన వేమూరి నవీన్, నరసింహారావు, వేమూరి సుధాకర్‌కు మధ్య కొంత కాలంగా భూ వివాదం నడుస్తున్నది. సుధాకర్ భార్య లక్ష్మిని హత్య చేసేందుకు నవీన్, నరసింహారావు కుట్ర పన్నారు. అందుకు పట్టణానికి చెందిన గణేశ్, కట్టెమని యశ్వంత్‌కు రూ.60వేల సుపారీ ఇచ్చారు. గత నెల 7న లక్ష్మి గ్రామంలో వాకింగ్ చేస్తుండగా నిందితులు బైక్‌పై వెళ్లి ఆమెపై కర్రలతో దాడి చేసి పారిపోయారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. మరో నిందితుడు నరసింహారావు పరారీలో ఉన్నట్లు సీఐ తెలిపారు.